



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 8


# నేటి నుంచి 'జాగ్రృతి జనం బాట'

- జిల్లాలో రెండు రోజుల పాటు 'కవిత' పర్యటన
- 20న శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్ల
- 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 19): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టనున్న జనం బాట నేటి నుంచి ప్రారంభం కాబోతుంది. ఇందుకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజల్లోకి నేరుగా వెళ్లి వారి సమస్యలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కవిత ఈనెల 20,21 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 20న శేరిలిం గంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో జనం బాట పట్టనున్నారు. ఈనెల 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్ అసెంబ్లీనియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించి నాయకులు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.

**ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే..**

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు 'కవిత' జనం భాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి తెలిపారు. గ్రామాలు, బస్తీల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా రెండు రోజుల పాటు నిర్వహించే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అరటి రైతులకు కన్నీటి కష్టాలు



పంట పోలంలోనే పాడైన అరటి పంట



పంట పోలంలోనే ఎర్రగ మారిన అరటి కాయలు

**పెట్టుబడి రాని దయనీయ దుస్థితి**

**నాడు కిలో ధర 17 రూపాయలు,**

**నేడు కిలో ధర 4 రూపాయలు..**

**ప్రభుత్వం ఆదుకోవాలని అరటి రైతుల వినతి**

2లో

అరటి రైతుకు కష్టాలు వీడటం లేదు. ఆరు కాలం కష్టపడి పంటను పండించిన మార్కెల్లో ధర లేక, పెట్టుబడులు రాక లబోదబోమంటున్నాడు. లక్షలు పెట్టుబడులు పెట్టి అప్పుల పాలవుతున్నారు. గతంలో వికారాబాద్ జిల్లాలోనే పెదేముల్ మండలం అరటి పంట సాగుల్లో టాఫ్. ఇక్కడ పండించిన అరటి పంటను రైతులు మహారాష్ట, కర్ణాటకతో పాటు ఇతర ప్రాంతాలకు తరలించేది.

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 19) :

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ అధిక అభివృద్ధి

**మణికొండ మున్సిపల్‌లోని 121.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**

2లో



## పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ




- ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం
- ప్రతి ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం
- ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వికారాబాద్ జిల్లా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

2లో

## మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ చీరలు

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించాలని, తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చీరల పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
20 నవంబర్ 2025

# అరటి రైతులకు కన్నీటి కష్టాలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 19) :** అరటి రైతుకు కష్టాలు వీడటం లేదు. ఆరు కాలం కష్టపడి పంటను పండించిన మార్కెట్లో ధర లేక, పెట్టుబడులు రాక లబోదబో మంటున్నాడు. లక్షల రుపాయలు పెట్టుబడులు పెట్టి అప్పుల పాలవుతున్నారు. గతంలో వికారాబాద్ జిల్లాలోనే పెదేముల్ మండలం అరటి పంట సాగుల్లో టాప్. ఇక్కడ పండించిన అరటి పంటను రైతులు మహారాష్ట, కర్ణాటకతో పాటు ఇతర ప్రాంతాలకు తరలించేది. గత పదేళ్ల క్రితం అరటి పంటకు వైరస్ రావడం, మండలంలో అర్టీ కల్చర్ అధికారులు సరైన సమయంలో సూచనలు, సలహాలు ఇవ్వకపోవడంతో పెద్ద ఎత్తున రైతులు నష్టపోవడంతో రైతులు అరటి పంటను తగ్గింది, చెరుకు, కూరగాయ, పసుపు, వరితో పాటు ఇతర పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత మూడేళ్ల నుండి మళ్లీ అరటి పంటలకు డిమాండ్ పెరుగడంతో రైతులు ఆరటి పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు.సుమారు 2022 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు అరటి పంటలు సాగుచేసుకున్న రైతులకు అనుకున్న ధర దక్కడంతో వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్, మర్పల్లి, బంట్వారం, తాండూరు, కోటపల్లితో పాటు పలు గ్రామాలల్లో రైతులు వేల ఎకరాలల్లో అరటి పంటను సాగుచేశారు. మార్కెట్లో అరటి పంటకు భలే డిమాండ్ పలికింది. రైతులు అరటి కాయలను కోతుల కోసి మార్కెట్లో రూ.15 నుండి రూ.17 వర కు కిలో ధర విక్రయించారు. 2025 సంవత్సరంలో సెప్టెంబర్ మాసంలో అరటి పంటకు ధర పూర్తిగ పడిపోయింది.



పెద్దేముల్‌లో అరటి పంటకు ధరలు లేక నేల కొరిగిన పంటను చూయిస్తున్న రైతు షకీల్

అనుకున్న కంటే హూహించని రీతిలో ధర పడిపోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు. గత ఏడాది రూ.15 నుండి 17 రుపాయలు కిలో ధర పలకిన అరటి కాయలు ప్రస్తుతం రూ.3 నుండి రూ.4కిలో ధర మార్కెట్లో పలుకడంతో ఏమి చేయాలన్న ఆలోచనలో పడ్డారు. కనీసం పెట్టుబడులు వస్తే ఎంతో పుణ్యం అంటున్నారు. పలు గ్రామాలల్లో రైతులు లక్షల రుపాయలు పెట్టుబడులు పెట్టారు. పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్, గాజీపూర్, బుద్దారం, హన్మాపూర్, ఇందూరు, ఆత్కూర్, తింసాన్‌పల్లి, పెద్దేముల్, జనగాంతో పాటు పలు గ్రామాలల్లో రైతులు వందల ఎకరాలల్లో అరటి పంటను సాగుచేశారు.ఎకరా పోలంకు సుమారు 80వేల నుండి రూ లక్ష వరకు పెట్టుబడులు పెట్టారు. ఏడాది పాటు పంటకు కలుపుతీతలు తీస్తు, సరైన సమయంలో మందులు వేస్తు పంటను సాగుచేశారు. చివరకు ధర తగ్గడంతో ఏమి చేయాలన్న ఆలోచనలో పడ్డారు.కనీసం చేసిన కష్టం లేకపోయిన పెట్టుబడులు వస్తే పుణ్యం అంటున్నారు.మహరాష్ట్ర, నాందేడ్, కర్ణాటకతో పాటు ఇతర రాష్టాలల్లో అరటి పంట అనున్నకంటే రెండితలు సాగు కావడంతో ధర తగ్గిందని, రైతులు అంటున్నారు.అడ్వాన్స్‌లు చెల్లించిన వ్యాపారస్థులు, దళారులు జాడ లేకుండా పోయారని పలు గ్రామాల రైతులు అంటున్నారు.కనీసం రూ.10 కిల్లో ధర పలకితే కనీసం పెట్టుబలులు వచ్చెదని అరటి రైతులు అంటున్నారు. మండలంలోని పలు గ్రామాలల్లో కౌలు రైతులు వందల ఎకరాల భూములలను లక్షల రుపాయలు ఖర్చు పెట్టి కౌలుకు వేసుకోని అరటి పంటలు సాగు చేస్తున్నారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన షకీల్ 16 ఎకరాల భూమిని కౌలుకు వేసుకోని సుమారు రూ.18లక్షల వరకు పెట్టుబడులు పెట్టి 16 ఎకరాలల్లోఅరటి పంటలు సాగుచేశారు. పంట సాగుచేసుకున్న సమయంలో ధరలు అనుకూలంగా ఉన్నాయి.ఆ సమయంలో రెండు రుపాయలు వెనుకకు వేసుకోవాలనుకున్నాడు.తీరా పంటలు చేతికి వస్తున్న సమయంలో అరటి పంటలకు దిన దిన ధరలు తగ్గిపోవడంతో ఆ రైతు ఏమి చేయాలన్న ఆలోచనలో పడ్డాడు. కనీసం అడ్వాన్స్ ఇచ్చిన వారు వచ్చి సమయానికి పంటను తీసుకెళుతారనుకుంటే ధరలు తగ్గడంతో వారు జాడలేకుండా పోయారంటున్నాడు. .దేవుడు దయతో అనుకూలంగా ధర ఉంటే సుమారు రూ.40లక్షల వరకు డబ్బులు వచ్చెదని రైతు షకీల్ తెలియచేశారు. ప్రస్తుతం ధర తగ్గడంతో ఇప్పటి వరకు కనీసం 8 లక్షల అరటి కాయలను విక్రయాలు చేయలేదని, సమయానికి మార్కెట్లో విక్రయాలు కాక పంటను పంట పోలంలో వదిలేయడం జరుగుతుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. అదే విదంగా పెద్దేముల్‌తో పాటు పలు గ్రామాలల్లో అరటి రైతుల గోస ఎవరికి రాదని రైతులు అంటున్నారు. ప్రభుత్వం అరటి పంటలు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 19):** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పై సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు.ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామన్నారు. ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.




కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈరోజు నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నా రు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు, మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ... ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ అధిక అభివృద్ధి





**మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 19) :** కాంగ్రెస్ ప్రభుత్వంతో హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆద్వర్యంలో మొత్తం 121.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సి పట్నం మహేందర్‌రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లోని 18 కోట్లతో నూతన మున్సిపల్ భవనం ప్రారంభించి, 100 కోట్లతో పందెన్ వాగు అభివృద్ధి పనులు, 3కోట్ల 50 లక్షలతో క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడంతో పాటు, అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్నామని అన్నారు. మణికొండ మున్సిపల్‌ని ఆదర్శవంతంగా తిర్చిదిద్ది ప్రతి సమస్యను తీరుస్తామని అన్నారు. ప్రతిఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మేలు జరుగుతుందని అన్నారు. ప్రజాపాలనలో ఎంతో మంది పేదలకు రేషన్‌కార్డుల పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వాల చేసిన త ప్పులు చేయకుండా పేదల కోసం కష్టపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అలాగే స్పోర్ట్స్‌కి



కూడా పెద్ద పీఠ వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.థ ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, స్పెషెల్ ఆఫీసర్ మనోహర్, మున్సిపల్ సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, తలారి మల్లేష్, ఏర్పుల కుమార్, గంగాధర్, బషీర్, శ్రీరాములు, బిఆర్‌ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ, ఉపేందర్‌రెడ్డి అందె లక్ష్మణ్ రావు, కుంబగళ్ల ధన్‌రాజ్‌తో పాటు స్థానికులు త దితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ రూరల్ బీజేపీలో కొత్త జోష్...

● పూర్తి స్థాయి కమిటీని ప్రకటించిన రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ ● రాష్ట్ర అధ్యక్షుడి ఆమోదంతో తుది జాబితా విడుదల

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 19):**
మేడ్చల్ రూరల్ బీజేపీలో కొత్త జోష్ నింపుతూ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ పటేల్ బుధవారం పూర్తి స్థాయి జిల్లా కమిటీని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆమోదం తెలిపిన ఈ కమిటీ రానున్న ఎన్నికల దిశగా కీలకంగా ఉండనున్నదని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

**ఉపాధ్యక్షులుగా ఐదుగురు నియామకం:**
జిల్లా పార్టీ వ్యవహారాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు పాతూరి ప్రభాకర్ రెడ్డి, వంగరి హృదయ్ కుమార్, గౌరారం జగన్ గౌడ్, గణాపురం శ్యాంసుందర్ శర్మ, సముద్రాల హంసరాణిలను ఉపాధ్యక్షులుగా నియమించారు.

**మూడు ప్రధాన కార్యదర్శులు:**
పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు నడిపేందుకు గోంగల్ల బాలేష్, అమరం మోహన్ రెడ్డి, గోనె శ్రీనివాస్ లను ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక చేశారు.



**జిల్లా కార్యదర్శులుగా ఏడుగురు:**
గ్రామ-మండల స్థాయి కార్యకలాపాలను విస్తరించేందుకు బుద్ధవరం లక్ష్మీ వేణు, మీర్పాటి జైపాల్ రెడ్డి, సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, బోడ శ్రీనివాస్ రావు, విలాసాగరం సుదర్శన్, విప్పర్ల హనుమాన్, మందడి పద్మా రెడ్డిలను కార్యదర్శులుగా నియమించారు.

**ఇతర కీలక బాధ్యతలు :**
కోశాధికారిగా లవంగా శ్రీకాంత్, ఆఫీస్ సెక్రటరీగా గాలి సంపత్ యాదవ్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా రామిడి బాపీ రెడ్డి, మీడియా కన్వీనర్‌గా చలువాది ప్రవీణ్ రావు, ఐటీ ఇన్‌ఛార్జ్‌గా కుర్ర పుణ్యరాజులను నియమించారు.

**బూత్ స్థాయికి బలోపేతమే లక్ష్యం :**
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా బూత్ కమిటీలు, శక్తికేంద్రాలు, పలు కమిటీలను పటిష్టం చేయడమే కొత్త కమిటీ ప్రధాన లక్ష్యమని అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ తెలిపారు. రూరల్ ప్రాంతాల్లో బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టే దిశగా ఈ కమిటీ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

## కుటుంబంలో కోల్పోయిన వ్యక్తిని తేలేము...

# అధైర్య పడకండి అండగా ఉంటాం

● బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి రెండు లక్షల ఆర్థిక సాయం... ● తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ నవంబర్ 19:**–చేవెళ్ల మండలం మీర్జగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తాండూర్ నియోజక వర్గనికి చెందిన 10 మంది క్షతగాత్రులకు ప్రభుత్వం తరుపున ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి బుధవారం తాండూరు తాసిల్దార్ కార్యాలయంలో చేవెళ్ల మండలం మీర్జాగూడ బస్సు ప్రమాదంలో తీవ్ర గాయాలైన తాండూరు నియోజకవర్గ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే. బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో కోల్పోయిన వ్యక్తులను తేలేము కానీ ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు అనంతరం తీవ్రంగా గాయాలైన వారికి కావలసిన సదుపాయాల తో పాటు వారికి చికిత్సకు సహాయ క సహకారాలు అందిస్తామని అన్నారు అనంతరం తీవ్రంగా



గాయాలైన కుటుంబాలకు ఒక్కొక్కరికి చొప్పున రెండు లక్షల రూపాయల చెక్కులను అందించారు అంతకుముందు దుబాయ్ లో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం చెందిన షేక్ ఎర్రన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మరో వ్యక్తి మృతి, అదేవిధంగా చేవెళ్ల మండలం మిర్జాగూడలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, ఉత్తమ్ చంద్, టౌన్ ప్రెసిడెంట్ హబీబ్ లాల, పురుషోత్తం రెడ్డి, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాలకుంట చెరువులో అక్రమ మట్టి పోతతో కబ్జా ప్రయత్నం...

● రాత్రివేళ మట్టి కుప్పలు.. ప్రైవేట్ వెంచర్ విస్తరణ? ● అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆవేదన

**మేడ్చల్, మేజర్ న్యూస్,(నవంబర్, 19):**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో ఉన్న మాలకుంట చెరువు పై అక్రమ ఆక్రమణలు పెరుగుతున్నాయి. రాత్రివేళల్లో భారీగా మట్టి కుప్పలు పోసి చెరువును చదును చేస్తూ, ప్రైవేట్ వెంచర్ విస్తరణ జరుగుతోందని స్థానికులు ఆక్షేపిస్తున్నారు.

తొమ్మిది ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు ప్రస్తుతం సగానికి తగ్గిపోయిందని గ్రామ ప్రజలు బాధ వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌ఎఫ్‌టిఎల్ పరిధిలోనే మట్టిపోసి వెంచర్ పనులు జరగుతున్నప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు స్పందించకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.

"ఫిర్యాదు చేస్తే రెండు రోజులు పని ఆగుతుంది. మూడో రోజు మళ్లీ రాత్రపూటే పనులు మొదలవుతాయి. ఇలా ఎంతకాలం సాగుతుంది?" అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చెరువును కాపాడాల్సిన అధికారులే నిశ్చలంగా వ్యవహరిస్తుండటం ఆందోళన కలిగిస్తోందని వారు ఆరోపించారు.

మాలకుంట వివరాలు అడగగా, స్థానిక మున్సిపల్ వార్డ్ అధికారి చెరువు పేరునే తప్పుగా తెలుపడంతో పాటు 'మా పరిధిలోకి రాదు' అని చెప్పడం గ్రామస్తులను మరింత ఆశ్చర్యానికి గురిచేసింది.

మాలకుంట చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి పోస్తూ, కబ్జా ప్రయత్నాలను వెంటనే ఆపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సంబంధిత శాఖలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## సున్నపు అశోక్‌కు అటల్ బీహారి వాజ్ పేయి సేవ రత్న సమ్మాన్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్.
మండలం లోని యాంకి గ్రామానికి చెందిన చిత్రకారుడు సున్నపు అశోక్.మరో ప్రశంస పత్రాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. వినూత్న రీతిలో చిత్ర కళా మరియు సూక్ష్మ చిత్రకళ రంగంలో రాణిస్తున్న కృషికి దేశ నలు మూలల నుండి పలు సంస్థలు అవార్డులు రికార్డులతో తన ప్రతిభకు పట్టం కట్టాయి. మరో మారు జీవన జాగృతి సేవ సంస్థ ప్రయగా రాజ్ ఉత్తరప్రదేశ్ వారు. అశోక్ కి "అటల్ బీహార్ వాచ్ పేయి సేవ రత్న సమ్మాన్ " ప్రశంస పత్రాన్ని బుదవారం రోజు జీవన జాగృతి సంస్థ డైరెక్టర్ ప్రదీప్ శర్మ గారు ఆన్ లైన్ వేదికలో పర్చ్యువల్ సర్టిఫికెట్‌ని అందించారు అని అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు అభినందించారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి..



మినీ గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 19):** గ్రంథాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ మినీ గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత గ్రంథాలయంలో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ రావు, స్థానిక నాయకులు కృష్ణయ్య, షార్ఫోదిన్, గుండా బాలకృష్ణ, భీమ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాని కాపాడుకోవాలి

● కామన్ పల్లి పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడివో రామకృష్ణ నాయక్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 19)** మరుగుదొడ్డి నిర్మించుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాడుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని కామన్ పల్లి గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థులకు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా విద్యార్థులకు మధ్యాహ్న వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మైసిగండి ఆలయ పూజారికి సతీ వియోగం

## మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ పూజారి రామావత్ బిచ్యనాయక్ సతీమణి రామావత్ లక్ష్మి వృధాప్యంతో బాదపడుతూ మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలయ పూజారి బీచ్యనాయక్, కుటుంబీకులు అమృనాయక్ పాండు దశరథ్ పంత్య శివలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మాధారం శేఖర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, నాయకులు తులసీరాంనాయక్, రాము, అమర్‌సింగ్ తదితరులు ఉన్నారు.



# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆమె విగ్రహానికి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రూపాయి మూల్యాంకణం రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. సామాజిక, రాజకీయ సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరాగాంధీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. ఆమె స్పూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దావల్గారి గోపాల్‌రెడ్డి, జూలురి పాండుగౌడ్, పడాల ప్రభాకర్, నర్సింలు, ముడిమ్యాల సోసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు జనార్దన్, నరేందర్, మల్లేష్, అనిఫ్, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జీ మాణిక్యం, నాయకులు నరేందర్‌గౌడ్, గంగి యాదయ్య తదితరులు ఉన్నారు.

# పేదల ఆకలి తీర్చిన ఘనత ఇందిరాగాంధీదే



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 19) గరీబీ హటావో నినాదంతో పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కే దక్కుతుందని పార్టీ నాయకులు చెప్పారు. బుధవారం ఆమె 108 జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ తొలి మహిళ ప్రధానిగా, ఉక్కు మనిషిగా, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు అని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు సాగుతూ ఆమె జయంతి రోజు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందని వివరించారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం చీరలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మానయ్య, మంగ్లీ రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం ఖలీల్, అంజన్ రెడ్డి, ఖాదర్ ఖాద్రి, మల్లయ్య, సురేష్, కరీం, మైసయ్య, అలీమ్, శ్రీకాంత్, ఫరీద్, మహేష్, నాసర్, కుమార్ గౌడ్, రఫీ, అంజద్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో 19 ఏఎంజీఎల్ 02 కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

# ఎస్ఎన్ డిపి నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి

## నబిల్ కాలనీ నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 19):జల్ పల్లి మున్సిపాలిటీ 3వ వార్డు నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్ డిపి నాలా పనులను బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలు వర్షం పడ్డప్పుడు ముంపుకు గురి కాకుండా ఉండేందుకు ఎస్ఎన్ డిపి నాలా పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించామని, అప్పుడు పనులు శర వేగంగా జరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న, ప్రభుత్వ నిర్లక్ష్యంతో నాలా పనులు నత్త నడకగా జరుగుతున్నాయన్నారు.అధికారులు త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, నబిల్ కాలనీ ప్రజలు చాలాకాలంగా మురుగు, వర్షపు నీటి సమస్యల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనులను సమగ్రంగా సమీక్ష చేసి, తక్షణమే సిబ్బందిని పెంచి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, డిఈ ఇస్రాత్ ఆయేషా, బిఆర్ఎస్ నాయకులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అఫ్జల్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, అబ్దుల్లాబీన్ గాలిబ్, బిఆర్ఎస్ నాయకురాలు సమీనా నుస్రత్, అబ్దుల్ కరీం, హుస్సేన్, సయ్యద్ ఆరిఫ్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధీరత్వానికి నిదర్శనం ఝాన్సీ లక్ష్మీబాయి

## ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కళ్యాణి




మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు19): ధీరత్వానికి నిదర్శనం ఝాన్సీ లక్ష్మీబాయి అని,నేటీ మహిళాలకు రోల్ మోడల్ అని ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కళ్యాణి అన్నారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసిఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ.. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా, ఆమె 1857 నాటి భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఒక ధీరమైన వీరవనిత అని గుర్తు చేసుకుంటారు. ఆమె అసలు పేరు మణికర్ణిక తాంబే అని, వారణాసిలో జన్మించి చిన్నతనం నుండే యుద్ధ విద్యల్లో శిక్షణ పొందిందని సందర్భంగా స్మరించుకుంటారు. ఝాన్సీ రాజ్యం కోసం మరియు బ్రిటిష్ పాలన నుండి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం ఆమెను భారతీయ జాతీయవాదానికి చిహ్నంగా మార్చింది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర , ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్, ఎబివిపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్, ఎబివిపి మహేశ్వరం టౌన్ జాయింట్ సెక్రెటరీ ప్రణీత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతాయి

- బడుగుబలహీనవర్గాల ఆరాధ్యులుగా, ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనం దివంగత ఇందిరమ్మ
- కడ్తాల్‌లో దివంగత మాజీ ప్రధానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19):భారత తొలిమహిళా ప్రధానిగా దివంగత ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను రూపొందించి సమర్ధవంతంగా అమలుచేసిన ఆమె బడుగుబలహీనవర్గాల ఆరాధ్యురాలిగా, ధైర్యసాహసాలకు నిదర్శంగా ఖ్యాతిగడించిందని ఎమ్మెల్యే కొనియాడారు. కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి, మహిళా సాధికారతకు ఇందిరాగాంధీ కృషి అప్రతిహతమన్నారు. ఆమె ధైర్యసాహసాలు, దూరదృష్టి, నాయకత్వం భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయికరణ, గ్రీన్ రివల్యూషన్, పేదల సంక్షేమం కోసం అమలు చేసిన కార్యక్రమాల సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలపరిచారని ఎమ్మెల్యే కసిరెడ్డి గుర్తుచేశారు. పేదల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన ఆమె అమలు చేసిన పథకాలు నేటికీ కోట్లాదిమందికి అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ గారు భారత దేశాన్ని అంతర్జాతీయ వేదికపై శక్తివంతమైన దేశంగా నిలబెట్టిన అసాధారణ నాయకురాలని అన్నారు. దేశ ఆర్థిక, రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి పరిపాలన సాగిస్తోందని,ప్రభుత్వ పథకాలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతున్నదని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బిఖ్యా నాయక్, లక్ష్మయ్య, బ్రహ్మచారి, జహంగీర్ అలి, యాదయ్య గౌడ్, జహంగీర్ బాబా, చందోజీ, బిక్షపతి, యాదగిరి రెడ్డి, శ్రీను, హీరాసింగ్, జాన్య నాయక్, నరేందర్, క్యామ రాజేష్, షాబుద్దీన్ ఇమ్రాన్, బోసు రవి, కర్రోళ్ల రమేష్, బానుకిరణ్, తులసిరామ్, భరత్‌యాదవ్, సోమరాజు సందీప్, శ్రీకాంత్, ఎర్రోళ్ల మహేష్, రమేష్, శ్రీను, రాజు, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.98 కోట్లతో పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి...

- 3 షెడ్లు, టాయిలెట్ బ్లాక్స్, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన....
- హమ్ పథకం లో 10 వేల కోట్లతో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు..
- ఓఆర్ఆర్ నుండి లగచర్ల పారిశ్రామిక వాడ వరకు రేడియల్ రోడ్డు..
- పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్....

**పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 19)**

పరిగి పట్టణంలో రూ.1.98 కోట్లతో పరిగి మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో మంజూరైన నూతన షెడ్లు, టాయిలెట్స్, సీసీ రోడ్లకు మార్కెటింగ్ పాలక వర్గంతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి గురించి ప్రతిపాదనలు తీసుకువెళ్లి ప్రత్యేక చొరవ తీసుకొని రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తమ పంటలను అమ్ముకోవడానికి మార్కెట్‌కి వచ్చే రైతులు ఏలాంటి ఇబ్బంది కాకుండా షెడ్ల నిర్మాణం మరియు సిసి రోడ్లు మరియు టాయిలెట్స్ త్వరలో కట్టి అందుబాటులోకి తెస్తామని రైతులను అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. రైతులకు పంట కొనుగోలు కేంద్రాలకు సంబంధించినటువంటి ఏలాంటి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్ని రకాల పంటలను కొంటుందని తెలిపారు. హమ్ పథకం ద్వారా పదివేల కోట్ల రూపాయల వెచ్చించి ప్రభుత్వం ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని ప్రధాన లక్ష్యం తో మంజూరు చేసిందని గుర్తు చేశారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామానికి బీడీ రోడ్డు కట్టాలని ప్రధాన లక్ష్యంతో హమ్ పథకం తెచ్చామని పేర్కొన్నారు. ఓ ఆర్ ఆర్ నుండి లగ చేర్ల వరకు రేడియేల్ రోడ్డు మంజూరు అయ్యిందని ఈ రోడ్డు



నిర్మాణం వల్ల లగ చర్ల పారిశ్రామిక ప్రాంతానికి ఓ ఆర్ ఆర్ రోడ్డు నుండి అత్యున్నత టెక్నాలజీ తో కూడినటువంటి ప్రపంచ స్థాయి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ రోడ్డు పరిగి మండలం మరియు దోమ మండలం పలు గ్రామాల ద్వారా లగ చర్ల పారిశ్రామిక వాడకు చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా మొన్ననే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిగి కి విచేసి రైతులకు విద్యుత్ సమస్యలను తీర్చడానికి సుమారు 100 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. సుమారు 1000 కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేపట్టారని గుర్తు చేశారు.. ఇప్పటికే రైతులకు మూడో విడతలుగా రైతు భరోసా నిధులు మంజూరు చేశారని పోయిన విడతలో తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని దృఢ సంకల్పంతో ఉన్నారని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి సహకారంతో చేపడుతామన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్ సిద్ధాంతి పార్థ సారథి పంతులు పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మండలాధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్‌పై అప్రమత్తం కావాలి

- 2050 నాటికి 10 మిలియన్ల మరణాలు సంభవించే అవకాశం .. నిపుణుల హెచ్చరిక
- వరల్డ్ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా మెడిసిటీ హాస్పిటల్‌లో ప్రత్యేక అవగాహన

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 19):
సూక్ష్మజీవుల నిరోధకత (యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్) వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. నవంబర్ 18 నుంచి 24 వరకు జరుపుకునే వరల్డ్ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా, గత వారం రోజులుగా హాస్పిటల్‌కు వచ్చే రోగులకు పోస్టర్లు, కరపత్రాలు అందించి యాంటీబయోటిక్స్‌ను ఇష్టానుసారం వాడటం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. సందేహాలకు సమాధానాలు కూడా ఇచ్చారు.

బుధవారం హాస్పిటల్ ఆడిటోరియంలో వైద్యులు, మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ సెషన్ నిర్వహించారు. సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలనం అనంతరం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్య కళాశాల, జనగాం మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. జ్యోతి లక్ష్మి మొదలియార్ హాజరయ్యారు.



డా. జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ,.. యాంటీబయోటిక్స్ అనవసర వినియోగం ప్రపంచ ఆరోగ్య భద్రతకు పెద్ద సవాలుగా మారుతోందని తెలిపారు. 2022 సంవత్సరంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ కారణంగా 4.95 మిలియన్ మరణాలు సంభవించాయని, ప్రస్తుత ధోరణి కొనసాగితే 2050 నాటికి ఈ సంఖ్య 10 మిలియన్లకు చేరవచ్చని నిపుణుల అంచనా ఉందని వివరించారు.

ప్రత్యేకంగా భారతదేశంలో నియోనేటల్ ఇన్ఫెక్షన్ల కారణంగా ఏటా 58,000 పసికందులు ప్రాణాలు కోల్పోతున్నారనే గణాంకాలు ఆందోళనకరమని అన్నారు. ఈ సంఖ్య యాంటీబయోటిక్స్ దుర్వినియోగం ఎంత తీవ్రమైందో చూపుతున్నదని పేర్కొన్నారు. చిన్న ఆరోగ్య సమస్యలకైనా యాంటీబయోటిక్స్ వినియోగం పెరిగిపోవడం ప్రమాదకరమని, అవసరంలేని సందర్భాల్లో మందులు వాడకూడదని, వైద్యులు కూడా మందుల సూచనలో మరింత జాగ్రత్త వహించాలని సూచించారు.

## ఇందిరాగాంధీ సంస్కరణల వల్లే దేశ ప్రగతి : నర్సిములు యాదవ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 19):**
దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ చేపట్టిన సంస్కరణలే దేశ అభివృద్ధికి పునాది అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా అలియాబాద్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ,.. ఇందిరా గాంధీ చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, దేశ బలానికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు కంఠం కృష్ణారెడ్డి, ఏళ్ల మల్లేష్, పట్టా బాల్ నర్సింహా, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మదా, అబ్బ గౌని భాస్కర్ గౌడ్, చాట్లపల్లి నర్సింగ్, యాదగిరి, ముద్దం వీరారెడ్డి, తుంకి స్వామి, కొమ్ము వినోద్, ర్యాకల నాగేష్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లిలో ఇందిరాగాంధీ జయంతి...



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 19):
మూడు చింతలపల్లిలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, బాల నరసింహ, వంగ వెంకట రమణరెడ్డి, వంగ లక్ష్మారెడ్డి,గుర్రం బస్వారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్‌లో స్వర్గీయ ఇందిరగాందీ జయంతి



పెద్దేముల్‌లో ఇందిరగాందీ జయంతి జరుపుకుంటున్న దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 19):**
పెద్దేముల్ మండల కేంద్రంలో బుదవారం మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరగాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల దండలు వేసి నివాళ్లు అరించారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, రియాజ్, షబీర్, ఎగ్బాల్, డివై. నర్సిములు, వడ్ల ఆనందం, కోళ్ల గోపాల్, ఫయాజ్,అర్విందు మల్లెశం,విఠల్, బామయ్య, సామేల్, చెట్ల మీది రామప్ప, సాయిబాబ, భీమేశ్వర్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు పక్కగృహలు, అభివృద్ది పథకాలు దక్కాయన్నారు.

# భక్తి తత్పరతను చాటుకున్న మనోహర్‌గుప్త

కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 19): భగవంతుని కృప ఉండాలని గత 16 సంవత్సరాలను అయ్యప్ప మాలధారణ స్వాములకు క్రమం తప్పకుండా అయ్యప్ప దుస్తులను అందజేస్తూ భక్తి తత్పరతను చాటుకుంటున్నాడు. మండలంలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన అమరవాది మనోహర్‌గుప్త బుధవారం అయ్యప్ప మాలధారణ స్వాములకు దుస్తులు అందించారు.మాలధారణ స్వాములు అభినందించి అయ్యప్పస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నారు.



# ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి..

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : భారత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. పేదరిక నిర్మూలనకు, మహిళల సంక్షేమానికి ఆమె తీసుకున్న నిర్ణయాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు సాతిరి ఎల్లేష్, చీదేడ్ గ్రామ మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, చెన్నారెడ్డి మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్, ఆరుట్ల మాజీ సర్పంచ్‌లు పండరీనాథ్, అనంగల్ల యాదయ్య, నాయకులు ముచ్చర్ల వెంకటేష్, కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, మాదగోని జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సికిందర్ రెడ్డి, రావుల రాఘవ తదితరులు పాల్గొన్నారు.



★ నోములలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి..

మండలంలోని నోముల గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గ్రామశాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లాటి రవీందర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. దేశ ప్రజలకు విద్య, వైద్యం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, గ్రామ ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, ఎండీ రియాజ్ నాయకులు వల్లూరి ఆంజనేయులు, మోకిల్ల ఉపేందర్ రెడ్డి, మంగళారం మహేష్, కందకట్ల ఇంద్రారెడ్డి, ఎర్ర శివకుమార్ , రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

★మండల కేంద్రంలో ఇందిరా 108 జయంతి వేడుకలు

కందుకూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 19):ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108 జయంతిని సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంక టేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జంగారెడ్డి, నాయకులు పాల్గొని ఇందిరా చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జంగారెడ్డి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ, అనుశక్తివంటి నిర్ణయాలను ధృడమూన నిర్ణయాలను తీసుకున్న ధీర మహిళ అని కొనియాడారు. హరిత విప్లవం, పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్‌బేగ్, సురసాని ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, మాజీ ఉపసర్పంచ్



గుండ్ర సుధాకర్‌రెడ్డి,బీసీ సెల్ ప్రెసిడెంట్ సరికొండ జగన్, మాజీ వార్డు సభ్యులు రామ్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, వరికుప్పల బాబు,బుక్క పాండురంగారెడ్డి,ఎగ్గిడి కృష్ణ,అంకగళ్ల దర్శన్, సరికొండ చిన్న జగన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, చిందం శ్రీకాంత్, మంగలి ప్రశాంత్, కందుకూరు, కొత్తగూడ గ్రామశాఖ అధ్యక్షులు గాదె కుమార్,బొక్క సంజీవరెడ్డి, జాపాల బలరామ్,సీనియర్ నాయకులు ఎండి మోహిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్కులపల్లిలో పంచాయతి కార్మికురాలి మృతి

▶▶ నివాళులర్పించి మృతురాలి కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్

▶▶ అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వపరంగా రూ. 10వేలు అందజేసిన పంచాయతి కార్యదర్శి నవీన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతిలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేసే పడాల రాములమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, స్థానికులతో కలిసి రాములమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థి సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ రాములమ్మ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకునేలా చూస్తామని భరోసానిచ్చారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికురాలు రాములమ్మ అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వపరంగా 10వేల రూపాయల ఆర్థికసహాయాన్ని పంచాయతి కార్యదర్శి



నవీన్ మృతురాలి కుటుంబీకులకు అందజేశారు. రాములమ్మ కుటుంబీకులను పరామర్శించినవారిలో బికెఆర్ వెంట యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, గ్రామస్థులు కృష్ణయ్య, యాదయ్య, పంచాయతి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి

## –చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సూచించారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని మొయినాబాద్ మండలం షాపూర్ స్టేజి వద్ద రహదారి విస్తరణ పనులను ఆయన స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు విస్తరణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు మలపుల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, మలపుల రోడ్డు వెడల్పులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు విస్తరణ సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాలు జరగకుండా రేడియం, సూచిక బోర్డులు, డివైడర్లు వంటివి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సొసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దావల్గారి గోపాల్‌రెడ్డి, జూలురి పాండుగౌడ్, పడాల ప్రభాకర్, నర్సింలు, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు జనార్దన్, నరేందర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు తదితరులు ఉన్నారు.

# ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన పోరాటం మరువలేనిది




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 19) బ్రిటిష్ కు వ్యతిరేకంగా ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన పోరాటం మరువలేనిదని ఏబీవీపీ నాయకులు కొనియాడారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె జయంతి నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యుద్ధ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మహిళలకు యుద్ధ నైపుణ్యాలు నేర్పించిన ఘనత ఆమెకి దక్కిందన్నారు. బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో మొదట తిరుగుబాటులో నిలిచిన వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు పురుగుల శివ, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, గోపి, గిరి, నరేష్, ఎడవల్లి అంజి, చెన్నంశెట్టి మల్లేష్, సురేష్ నాయక్, సుమన్ నాయక్, తరుణ్ రాథోడ్, సాయికుమార్, సాయికిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. ఫోటో 19 ఏ ఎం జిఎల్ 01 ఝాన్సీ లక్ష్మీబాయి కి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు.

# యోనెక్స్ సన్‌రైజ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2025




మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 19) ః యోనెక్స్ సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూ11 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2025 కడపలో జరుగుతున్న టోర్నిలో మణికొండ మ్యాచ్‌పాయింట్ అకాడమి క్రీడాకారిని ల ట్టాల శాన్వి మరియు విశాఖ జిల్లా క్రీడాకారిని ఎవిలిన్ ప్రియాంక్ జోడి యూ 11 డ బుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో ద్వితియ స్థానం గెలుచుకున్నారు. 50 నిమిషాల పాటు నువ్వా నేనా అని సాగిన మ్యాచ్‌లో చివరికి మ్యాచ్‌పాయింట్ జోడి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ పాయింట్ చైర్మన్ మరియు హెడ్ కోచ్ వేణు ముప్పాల, కోచ్ రాధా కృష్ణ, కొచింగ్ సిబ్బంది వినోద్, సిద్దూ, శివ త దితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమే : వజ్రేష్ యాదవ్

● దేవరయాంజాల్‌లో ఘనంగా 108వ జయంతి వేడుకలు



**శామిర్ పేట,మేజర్ న్యూస్, (నవంబర్ 19):** దేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన సేవలు అపారమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఆమె 108వ జయంతిని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వజ్రేష్ యాదవ్ హాజరై, నేతలతో కలిసి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు.

**20 సూత్రాల పథకం – ప్రజల్లో మార్పు**

ఇందిరా గాంధీ అమలు చేసిన 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతీయాకరణ, పేదలకు భూముల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పులు తీసుకువచ్చాయని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి సేవ చేసినందుకే ఆమె ప్రజల గుండెల్లో నేటికీ నిలిచిపోయారని తెలిపారు. అలాగే, ఆమె చూపిన మార్గంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పెండం లక్ష్మీ నారాయణ, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, కట్ట మైసమ్మ దేవాలయం చైర్మన్ మేకల మహేందర్ యాదవ్, రామాలయం ధర్మకర్తలు ఎల్లేంకి భారతి, వలందాసు మురళి గౌడ్, భీమిడి కొండల్ రెడ్డి, నానిగళ్ళ హరి గోపాల్, గుడిసేని హరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీరాల యాదగిరి, గూడూరు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్, కోశాధికారి చింతల నర్సింహా రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బోల్లబోయిన నాగమణి, ఒబీసీ సెల్ ఉపాధ్యక్షులు తిగుళ్ల దర్శన్ గౌడ్, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, బాణాల జనార్దన్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, బిక్షపతి, గట్టు ప్రదీప్ కుమార్, మిర్యాల్ కార్ సాయి కుమార్, నక్క మల్లేష్ గౌడ్, తాడెం రాము, కేశవులు, వజ్జల శేశాంత్, మన్నే బిక్షపతి, గొడుగు బాలకృష్ణ, పెండం సాయి మనీష్‌తో పాటు అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి మంగళం జిన్నర్స్ మిల్‌లో...

# సీసీఐ ద్వార పత్తి కొనుగోలు ప్రారంభం



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 19):** నేడు (గురువారం) నుండి పెద్దేముల్ మండల మంగళం జిన్నింగ్ కాటన్ మిల్లుల్లో సీసీఐ ద్వార పత్తి కొనోగులు ప్రారంభం అవుతుందని మంగళం జిన్నింగ్ మిల్ యజమానులు అల్లెంకల సంతోష్ బుధవారం సాయత్రం తెలియ చేశారు. పత్తి రైతులు మంగళం జిన్నింగ్ మిల్ పై కపాస్ స్లాట్ బుక్ చేసు కోవచ్చన్నారు. మంగళం జిన్నింగ్ మిల్‌లో సీసీఐ తుకాలు ప్రారంభం ఆలస్యం కావడంతో అటు రైతులు ఇటు మంగళం జిన్నింగ్ మిల్ యజమానులు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారు. బుదవారంతో ప్రభుత్వం నుండి పూర్తి అనుమతి రావడం జరిగింద న్నారు. మంగళం జిన్నింగ్ పై స్లాట్ బుక్ చేసిన రైతులు తీసుకొస్తే వెంటనే వారి బండ్లు కాలిచేయించడం జరుగుతుందన్నారు.




# తూంకుంటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

● రూ.87 లక్షలతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలకు శ్రీకారం

● ప్రతి కాలనీకి అభివృద్ధి చేరేలా కృషి - వజ్రేష్ యాదవ్

**షామిర్ పేట, మేజర్ న్యూస్,నవంబర్,19):** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ తూంకుంట మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వివిధ వార్డుల్లో మొత్తం రూ.87 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి.

తూంకుంటలో అభివృద్ధి అవసరాల నేపథ్యంలో స్థానిక ప్రజల అభ్యర్థనల మేరకు రహదారి నిర్మాణాలు, పారుదల వ్యవస్థల మెరుగుదలకు ఈ పనులు చేపట్టినట్టు నాయకులు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, యూడీఎస్ లైన్ ఏర్పాటు పనులు పూర్తయితే ప్రజలకు ప్రయాణసౌకర్యం, పారుదల వ్యవస్థ మరింత మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు.

4వ వార్డులో రూ.21 లక్షలతో సీసీ రోడ్డు, 6వ వార్డులో రూ.14 లక్షలతో, 7వ వార్డులో రూ.27 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నారు. అదనంగా రూ.16 లక్షలతో మరో సీసీ రోడ్డుకు, రూ.9.50 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది.



ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఏ–బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి రజని వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎద్దు నాగేశ యాదవ్ పాల్గొన్నారు.

అదేవిధంగా మూడు చింతలపల్లి, గుండ్లపోచంపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ్, సాయిపేట్ శ్రీనివాస్, తుంకి రమేశ్, రామాలయం చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చీరాల యాదగిరి, బొల్లబోయిన నాగమణి, గట్టు ప్రదీప్ కుమార్, మన్నే బిక్షపతి, కత్తి రమేష్, స్థానిక ధర్మకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. తూంకుంట మున్సిపాలిటీలో రహదారి మౌలిక సదుపాయాలు, నీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రతి కాలనీకి అభివృద్ధి చేరేలా కృషి చేస్తామని, త్వరలో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు.

# పెద్దేముల్ నూతన ఎస్ఐగా శంకర్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 19): పెద్దేముల్ మండల నూతన ఎస్ఐగా శంకర్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి బుదవారం నాడు ఉత్తర్వులు జారీ చేశాడు.పెద్దేముల్‌లో పని చేసిన ఎస్ఐ వేణుకుమార్‌ను వీఆర్‌కు అటాచ్ చేస్తూన్నట్లు సమాచారం. పెద్దేముల్ నూతన ఎస్ఐ శంకర్ గతంలో యాలాల, బషీరాబాద్ మండలాల్లో విధులు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.

### ఘనంగా ఆలయ ధ్వజ స్థంభం

# బొడ్రాయి వార్షికోత్సవ ఉత్సవాలు

### యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్





యాలాల మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం ధ్వజ స్థంభం బొడ్రాయి వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా బుధవారం గణనా తుడి పూజతో అంకురార్పణ చేశారు, ఈ పూజలో గ్రామ పెద్దలు యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,యాలాల మాజీ సర్పంచ్ రవీందర్, రాపోల్ రాములు,కృష్ణయ్య, పెండ్యాల శివ కుమార్,డాక్టర్ రమేష్,నర్సింగ్,మహిపాల్, బుర్నపురి నర్సిములు తదితరులు ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం,శుక్రవారం కూడా పూజలు కొనసాగుతాయని రేపు గురువారం చంద్రంతో అభిషేకం,పూజలు,చివరి రోజు శుక్రవారం నీటితో బొడ్రాయికి అభిషేకం పూజలు జరుగుతాయని శుక్రవారం మహాప్రసాద వితరణ గ్రామస్థులు అందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# బ్లాక్ స్పాట్ (యాక్సిడెంట్ ప్రదేశాలు)లను పరిశీలించిన పోలీసులు, ఇంజనీర్లు...



**పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 19).** హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి 163 పైన పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ (యాక్సిడెంట్ ప్రదేశాలు) లను పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ మోహన్ కృష్ణ, డిఈఈ నరేందర్, జెఈఈ సురేందర్ లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలని చర్చించారు.








## వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే సీజ్

★ జిల్లాలో ప్రతి నెల స్పెషల్ డ్రైవ్ ★ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): వికారాబాద్ జిల్లాలో సరైన నెంబర్ ప్లేట్లు లేని, టాంపరింగ్ చేయబడిన లేదా అక్రమ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 2025 అక్టోబర్ నెలలో మొత్తం 3,325 వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు. రోడ్డు భద్రత, నేరాల నియంత్రణ మరియు శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలోని మూడు సబ్-డివిజన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలిస్తే, పరిగి సబ్-డివిజన్‌లో అత్యధికంగా 1,843 వాహనాలను సీజ్ చేశారు. ఇందులో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 575 వాహనాలు, చేన్నముల్‌లో 512, కుల్కచర్లలో 204, దోమలో 189, బొంరాస్‌పేటలో 158, దౌల్తాబాద్‌లో 69, దుద్యాల్‌లో 73 వాహనాలు ఉన్నాయి. వికారాబాద్ సబ్-డివిజన్‌లో మొత్తం 1,085 వాహనాలు సీజ్ అయ్యాయి. వీటిలో వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో 639 వాహనాలు, కోట్పల్లిలో 84, బంట్వారంలో 87, ధారూర్‌లో 69, నవాబ్‌పేట్‌లో 67, మార్పల్లిలో 65, మరియు మోమిన్‌పేట్‌లో 74 వాహనాలు ఉన్నాయి. ఇక తాండూర్ సబ్-డివిజన్‌లో 397 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. వీటిలో కారన్‌కోట్‌లో 130, తాండూర్‌లో 119, బషీరాబాద్‌లో 99, పెద్దేముల్‌లో 44, మరియు యాలాల్‌లో 5 వాహనాలు ఉన్నాయి. ప్రతి వాహనదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా సరైన నెంబర్ ప్లేట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లు ప్రతి నెలా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, చట్టాలను గౌరవించాలని ఎస్పీ తెలిపారు.



## జర్నలిస్టు పిల్లలకు.. ఫీజు రాయితీ ఇవ్వాల్సిందే..!



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు

- రాయితీ ఇవ్వని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి హెచ్చరిక
- ఫీజు రాయితీపై కలెక్టర్‌కు టీడబ్ల్యుజేఎఫ్ నేతల వినతి
- జర్నలిస్టు పిల్లల ఫీజు రాయితీపై కలెక్టర్ భరోసా
- డీఈవో ఆధ్వర్యంలో త్వరలో ప్రత్యేక సమావేశం.


జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న టీడబ్ల్యుజేఎఫ్ నేతలు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి స్పష్టం చేశారు. రాయితీ ఇవ్వని స్కూళ్లపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. త్వరలో డీఈవో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఫీజు రాయితీపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నట్లు భరోసా ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీ ఇవ్వని పక్షంలో నేరుగా తనకు ఫిర్యాదు చేయాలన్నారు. నూతన అక్రిడిడేషన్ జారీ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని, త్వరలో అక్రిడిడేషన్ కార్డులు జారీ చసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్‌కు వినతి చేసిన వారిలో టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం అధ్యక్ష కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్‌గౌడ్, చేవెళ్ల అధ్యక్షుడు రాజు, మహేశ్వరం అధ్యక్ష కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు గోపాల్, ఎల్బీనగర్ అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహారెడ్డి, షాద్‌నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులుగౌడ్, సాయినాథ్‌రెడ్డి, తదితరులున్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతం..

టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కమిటీ కమిటీ ఆధ్వర్యంలోబుధవారం నిర్వహించిన హలో జర్నలిస్టు చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేరిబాయి గణేష్, ప్రధాన కార్యదర్శి మైల సైదులు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మణికుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహా, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాష, శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కొత్త అక్రిడిడేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాని డిమాండ్ చేశారు.

## చిన్న తనంలో పిల్లలకు పెళ్లిళ్లు వద్దు

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : చిన్న తనంలో పిల్లలకు వివాహాలు చేయొద్దని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బాల్య వివాహాల ముక్త భారత్ ప్రచార సమావేశాన్ని బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల నివారణలో పోలీస్, రెవెన్యూ, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, ఆరోగ్య, విద్య, కార్మిక, సామాజిక సంక్షేమశాఖ అధికారులు తమ బాధ్యతలను చురుగ్గా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలో చైల్డ్ మ్యారేజ్, హాట్‌స్పాట్ మ్యాప్, హైరిస్క్ కుటుంబాల గుర్తింపు వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కందుకూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

★హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు




కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 19):కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటి పీఏసీ చైర్మన్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు వెన్నుదండగా నిలవడంకోసం ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు 2400 రూపాయల మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.గత ఐదు రోజుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని 50 మంది రైతుల నుండి 50 వేల బస్తాల మొక్కజొన్నను సొసైటి ద్వారా కొనుగోలు చేసామని ఆయన తెలిపారు. 4 సంవత్సరాల తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్వరం ఇంచార్జీ కెఎల్‌ఆర్‌కు రైతులు కృతజ్ఞలు తెలుపుతున్నారని వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏఈవో రాఘవేందర్ చారీ,సొసైటి సిబ్బంది, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు విస్లావత్ శ్రీనునాయక్, రైతులు పాల్గొన్నారు.

## కోటిమంది మహిళలకు కోటి చీరలు పంపిణీ ప్రారంభం




ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 19):మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలకు కోటి 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు సారె-చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమైందని, అదే భావంతో ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలనే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

బుధవారం జరిగిన రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ చీరల పంపిణీపై పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని అన్ని కలెక్టర్లను ఆదేశించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా వాటిలో మహిళలను యజమానులుగా చేశామని సీఎం తెలిపారు. స్కూల్ యూనిఫార్ములు కుట్టే పనిని మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు. శిల్పారామంలో మూడు ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు సాగుతున్నాయని తెలిపారు. మహిళా ఉత్పత్తులకు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యమని అన్నారు. చీరల పంపిణీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.**గ్రామీణ ప్రాంతాల్లో : ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు పట్టణ ప్రాంతాల్లో : మార్చి 1 నుంచి 8 వరకు** ఇందిరమ్మ చీరల పంపిణీ జరగనుంది. కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎలాంటి వివాదాలు లేకుండా పూర్తి చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సీఎం సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్డిఓ సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్లు, మహిళా శక్తి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి కాంగ్రెస్.. బీసీలను నమ్మించి మోసం...

● 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదు ● బీసీ రిజర్వేషన్ న్యాయంగా చట్టబద్ధంగా ఇవ్వాలి ● రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 19):** బీసీలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునే ప్రసక్తేలేదని, చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కపట ప్రేమ చూస్తున్నారని తప్పుపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస జ్ఞానం లేదని, రొండున్నర కోట్ల బీసీల మనోభావాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కేవలం బీసీ ఓట్లను కొల్లగొట్టేందుకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని గుర్తుచేశారు.కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన ఒక వాగ్దానాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు.కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలు, చట్టం కోర్టులో నిలవకుండా వ్యవహరించిన తీరు వల్లనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. కేంద్రం మెడలు వంచి రిజర్వేషన్లు సాధిస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో తెలుపా లన్నారు. మోది బడే భాయ్ ముందు రేవంత్ రెడ్డి మోకరిల్లారాని, బీసీల పట్ల రేవంత్ రెడ్డికి ప్రేమ ఉంటే ఒక్కసారి కూడా ప్రధాని మోదీ తో రేవంత్ రెడ్డి ఎందుకు చర్చించలేదన్నారు. 42% బీసీ రిజర్వేషన్ల అమలులో చట్టబద్ధతలను సీఎం రేవంత్ రెడ్డి పరిగణనలోకి తీసుకోలేదని.. తెలంగాణ సీఎం రాజకీయంగా, పరిపాలనాపరంగా, ఆర్థికంగా విఫలమయ్యారు. కులగణనను మొదలుకుని జీవో దాకా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో అడుగడుగున చేసినదంతా మోసం, దగా, నయవంచన తప్ప మరొకటి లేదన్నారు. అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాల్సింది పోయి, ఏకపక్షంగా దేశ రాజధానికి వెళ్లి ధర్నా పేరిట కేవలం నాటకాలాడారని తప్పుపట్టారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ పేరిట కొంతకాలం హంగామా చేసి.. న్యాయస్థానాల్లో నిలబడని జీఓతో కేవలం బీసీల ఓటు బ్యాంకు కోసం రేవంత్ రెడ్డి మభ్యపెట్టారని ఆయన అన్నారు. బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని తుంగలో తొక్కి, పార్టీ పరంగా ఇస్తామని ప్రతిపాదనలు తెరపైకి తెచ్చిన నాడే కాంగ్రెస్ మోసం బయటపడిందన్నారు. సర్పంచ్ ఎన్నికలో పార్టీ గుర్తులే ఉండనపుడు కాంగ్రెస్ పార్టీ ఎలా పార్టీ పరంగా 42% రిజర్వేషన్స్ ఇస్తారు అని ఆయన ప్రశ్నించారు .

గ్రామ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఇప్పటికే పల్లెల్లో పాలన పడకేసి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్ల కల్పించి ఎన్నికలు నిర్వహించాలనీ ఆయన సవాలు విసిరారు. పార్లమెంటు లో రాహుల్ గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు బీసీ రిజర్వేషన్ల పై ఎందుకు ప్రస్తావన చేయలేదుని తప్పుపట్టారు. రాజ్యాంగ సవరణ చేసి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకువెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు.

రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల అంశం తేలే వరకు డిల్లీలో పోరాడాలన్నారు. బీసీలను నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్ల లో ఒక్క శాతం రిజర్వేషన్ వెనక్కు పోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి...

● అధికారులు సమన్వయంతో పనిచేయాలి ● ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి ● గ్రామాలలో అభివృద్ధి పనులను గుర్తించండి ● క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించాలి ● ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ నవంబర్ 19:-** తాండూర్ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలోఅన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్?తో పాటు తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మండలం వ్యాప్తంగా ఇప్పటి వరకు పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించడం తో పాటు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువుల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రతి పాదనలు అందచేయాల్సిందిగా అధికారులకు సూచించారు. మిషన్? భగీరథ ద్వారా తాగునీరు అందేలా చూడాలని, ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తెలిపారు. విద్యుత్తు సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేకంగా ప్లాన్లో రూపొందించి చర్యలను తక్షణమే చేపట్టాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండాలో ఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు.

విద్యుత్తు విషయంలో ఒక్క నిమిషం కూడా కరెంట్? సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు ఎక్కడెక్కడ అదనపు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లు అవసరమో ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అన్ని గ్రామాల్లో వైకుంఠదామాలు ఉండాలని, ఇప్పటికీ లేనట్లయితే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు పనులను వేగవంతం చేయాలని తెలిపారు.



దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించ చరాదని సూచించారు. తాం డూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిపథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తాము కృషి చేస్తున్నామని దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకా రం అవసరమని అప్పుడే అభివృద్ధి సాధ్యమవు తుం దని అన్నారు.అభివృద్ధికి అధికారులు సమన్వ యంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయి లో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని అభివృద్ధి పర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టినట్లయితే అభివృద్ధి మరింత సాధ్యమవుతుంద ని సమావేశంలో అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమీక్ష లో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ సత్తార్, ఎంపీడీవో విశ్వప్రసాద్, తాసిల్దార్ తారా సింగ్, ఎంపిఓ వినోద్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలలోనే

# వడ్లను విక్రయించాలి

● మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి



**ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 19):** రైతులు కొనుగోలు కేంద్రాలలోనే వడ్లను విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిదిలోని మోమిన్ కలాన్,గురుదోట్ల,రాంపూర్ తండా,గట్టేపల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు వరి కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఉన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యుడు పట్లోళ్ల రాములు,మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు గఫార్,సీనియర్ నాయకుడు మధు యాదవ్,లింగంపల్లి అశోక్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ రమేష్ కృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ నర్సిములు,ఎఈఓ సంజీవ్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలో

# ఇందిరాగాంధీ జయంతి

● కాంగ్రెస్ నేతల నివాళులు




**మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 19:**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ,... "ఇందిరాగాంధీ 1917 నవంబర్ 19న జన్మించారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రి. వ్యవసాయం, విజ్ఞానం, రక్షణ రంగాల్లో కీలక నిర్ణయాలు తీసి దేశాన్ని బలంగా తీర్చిదిద్దారు. 1971లో బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో ఆమె నాయకత్వాన్ని ప్రపంచం గుర్తించింది. గ్రీన్ రివల్యూషన్‌తో దేశాన్ని ఆహార లోటు నుంచి బయటపడేశారు" అని అన్నారు.

"1984లో ఆమె మరణించినా, ఆమె సేవలు చరిత్రలో నిలిచిపోతాయి. ఆమె ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాకారబోయిన మల్లేష్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, కందాడి నరేందర్ రెడ్డి, గువ్వ రవి, మారేపల్లి సుధాకర్, ఫిల్లిప్స్, గడిల కృష్ణారెడ్డి, గడిల మధుసూదన్ రెడ్డి, వినోద్ గౌడ్, అబ్రర్, సురేష్, మహేందర్ వర్మ, రాజేందర్, బలరాం రెడ్డి, వెంకట్, ఉదయ్ గౌడ్, రాధాకృష్ణ, వినోద్, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌభాగ్య కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఏఐసీసీ కోఆర్డినేటర్



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ పరిధిలో సౌభాగ్య కాలనీని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. కాలనీలో పర్యటించిన ఆయన, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఎస్ ఎన్ బి సి నాలా పనులు, రోడ్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసే దిశగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి లతో మాట్లాడి పరిష్కారం చూపిస్తానని తెలిపారు. కాలనీ ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను శ్రద్ధగా వినిపించుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని రాఘవేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, బుచ్చన్న, శ్రీకాంత్ శర్మ, బాల్ రెడ్డి, ఎం.ఎం. భాష, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం మొదటి ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**- "ఉక్కు మహిళ చిత్రపటానికి ఘన నివాళులు" -"మహానేత్రి సేవలను స్మరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19): దేశ మొట్ట మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో బడంగ్‌పేట్ చౌరస్తాలో బి ఎం సి అధ్యక్షులు గడ్డన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, ఆ మహనీయురాలి చిత్రపటానికి ఘన నివాళులర్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఉక్కు మహిళా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

పేదల కోసం భూహక్కులు కల్పించి, నివాసాల నిర్మాణానికి మార్గం చూపిన సంక్షేమ నాయకురాలు ఇందిరా గాంధీ ని పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఆమె తెచ్చిన పలు సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధికి పునాది వేశాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు చిన్నారులకు అరటిపండ్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను కొనసాగించారు. అనంతరం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల మీటింగ్‌లో పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేసి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్మేటి అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, నాయకులు నవారు మల్లారెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, బాలింగని జంగయ్య, సూర్ణగంటి విజయ్, పుట్టగల్ల జగన్, అయిలమ్మ, రమేష్ గౌడ్, అఫ్జల్, టేకుల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, ఇక్కే శ్రీనివాస్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేటలో ఘనంగా ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత మాజీ ప్రధాని, ఉక్కు మనిషి ఇందిరా గాంధీ 108వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, స్థానిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. పిల్లలతో కలిసి జయంతి వేడుకలు జరుపుకుంటూ కార్యక్రమాన్ని మరింత సార్థకంగా మార్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే మాజీ కార్పొరేటర్లు బండారి మనోహర్, బాలు నాయక్, జంగయ్య, పట్టగల జగన్, మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, సురకంటి విజయ్, సతీష్ గౌడ్, టెంపుల్ చైర్మన్ నరేష్ గౌడ్, నాయకులు విజయ్, ఇంద్రమ్మ, కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, అయిలమ్మ, భాను ప్రసాద్ గిరి, మైనార్టీ అధ్యక్షుడు అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్‌లో లార్డ్స్ విద్యార్థులు

**"కాంస్య పతకాలు సాధించిన ప్రతిభావంతుల్ని అభినందించిన చైర్మన్, వైస్ చైర్మన్"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19):బడంగ్‌పేట్ లార్డ్స్ స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్%-%2025లో తమ ప్రతిభను చాటుకొని కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. పదోవ కాంటినెంటల్ షాట్ కాన్ కరాటే నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఎం. అక్షర గౌరీ, పీ. యుతిక, కే. కోమల్, యం. రణ్‌వీర్, ఎన్. చంద్ర వర్ధన్, సి.హెచ్. శశి శ్రావణ్ పాల్గొని వివిధ విభాగాల్లో కాంస్య పతకాలను సాధించారు. వార్త తెలిసిన లార్డ్స్ గ్రూప్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ..

జపాన్‌కు చెందిన "షాట్ కాన్ కరాటే" వంటి ప్రతిష్ఠాత్మక కళలో మా విద్యార్థులు విజయాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలకు ప్రోత్సాహం అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు.

వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..

అకాడమిక్‌తో పాటు సాహిత్య, సాహపాఠ్య కార్యక్రమాల్లోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం లార్డ్స్ పాఠశాలల ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యా సంస్థ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇన్‌చార్జ్ రేఖ సాగర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాలాజీ ఫేస్- టు కాలనీవాసులతో సత్సంగం

**"శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19): సత్య సహవాసం, లేదా మంచి సహవాసం ఇది సత్యాన్ని అనుసరించే గురువులు, జ్ఞానాలు సాధకలతో కూడిన పవిత్ర సమూహంలో చేరడం, ఆధ్యాత్మిక వృద్ధినీ సాధించవచ్చని భావిస్తారని, శ్రీ శ్రీ సత్యనారాయణ వ్రతం చేస్తారని పారిజాత రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 31వ డివిజన్, శ్రీ సాయి బాలాజీ ఫేజ్%-%2 కాలనీ నివాసి మల్లికార్జున శర్మ ఇంట్లో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. వ్రత కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, పారిజాత నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తూ వారి సత్కారాన్ని స్వీకరించారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజకు అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి దంపతులు

బడంగ్‌పేట్ మాజీ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి నివాసంలో ధార్మిక కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజల్లో భాగమయ్యారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడిన పారిజాత నర్సింహారెడ్డి దంపతులు అయ్యప్ప దీక్ష కాలంలో భక్తి, నియమాచరణ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, గౌర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః ఝాన్సీ లక్ష్మీబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. బుధవారం ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో క్రిష్ణవేణి స్కూల్‌లో శ్రీశక్తి దివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమం నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ఝాన్సీలక్ష్మీబాయి వీరోచిత పోరాటం చేసి ఒంటి చేత్తో 14మందిని మట్టి కరిపిచిన వీరవనిత అని, పరతంత్ర పాలన నుంచి స్వేచ్ఛ భారతదేశం కోసం కలలు కన్నా ఝాన్సీలక్ష్మి బాయి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి హరిక, సభ్యులు అనిల్, హరికృష్ణ, ఆకాష్, , మణిదీప్, శివ, విద్యార్థులు ఉన్నారు.

## ఎంపీ నిధులతో గ్రామాల అభివృద్ధి

**-మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః ఎంపీ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని ధర్మసాగర్‌లో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## మద్యం కేసులో నలుగురికి ఒకరోజు జైలుశిక్ష

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.1000 జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా మద్యం సేవించి వాహనాలను నడిపిన కె.శేఖర్‌రెడ్డి, ఇనాయత్ పటేల్, చావ శ్రీకాంత్, అప్తబ్‌లను బుధవారం చేవెళ్ల కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి విజయ్‌కుమార్ ఉపాధ్యాయ పూర్తి వివరాలు తెలుసుకుని వారికి ఒకరోజు జైలుశిక్ష, జరిమాన విధించారు. వారిని రిమాండ్ తరలించారు.

## క్రీడల్లో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

**- వివిధ క్రీడలలో బంగారు, రజత పతకాలు కైవసం -అభినందించిన గీతం ఉన్నతాధికారులు**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సంస్థకు కీర్తిని తెచ్చి పెడుతున్నారు. ఆయా ఈవెంట్లలో పతకాలను గెలుచుకుని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ లో జరిగిన 'ది చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్' రాష్ట్ర స్థాయి పోటీలలో సీఎస్ఈ తొలి ఏడాది విద్యార్థి మందలపు శ్రీశాంత్ స్ట్రీట్ ఫైటర్ 6లో రజత పతకాన్ని సాధించారు.మరో అద్భుతమైన విజయంలో, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్కా, హైదరాబాదు లోని హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025-26లో (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.

# ఏ వ్యాధినైనా మందులు లేకుండానే తగ్గించుకోవచ్చు..

● మందుల తిండి.. చెడిపోయిన పొల్యూషన్‌కు అధికమవుతున్న వ్యాధులు ● మాగ్నెట్ థెరపీతో వ్యాధులకు చెక్ ● మ్యాగ్నెట్ తెరఫీ నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్

**కోటపల్లి మేజర్ న్యూస్, (నవంబర్ 19):**
ఆధునిక వైద్య విధానాల వెల్లువలో ప్రాచీన కాలపు ప్రకృతి వైద్య విధానాలెన్నో మరుగున పడుతూ వస్తున్నాయి. కాకపోతే మందుల దుష్ప్రభావాల గురించిన అవగాహన పెరిగే కొద్దీ మనిషి మళ్లీ ప్రాచీన చికిత్సల వైపు మొగ్గుచూపుతున్నాడు. పరిస్థితి సర్జరీదాకా వచ్చినప్పుడు ఆధునిక వైద్యాలు ఎలాగూ తప్పవు. కానీ, మిగతా పరిస్థితుల్లో ప్రకృతి వైద్య విధానాల ద్వారానే సమస్యనుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఆక్యు ప్రెషర్ , మాగ్నెట్ థెరపీ వంటి వైద్య విధానాలతో కొంత అవగాహన ఏర్పరుచుకుంటే ఇంటివద్దే కొన్ని వ్యాధులను నయం చేసుకోవచ్చునంటున్నారు నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్. అందులో భాగంగా 'మాగ్నెట్ థెరపీ' గురించిన వివరాలు, వాటి ప్రయోజనాలను వివరించారు.

భూమి అతిపెద్ద అయస్కాంత క్షేత్రం. కాకపోతే అది నేరుగా వైద్య చికి త్సలకు ఉపయోగపడదు. అందుకే అయస్కాంతాలను ప్రత్యేకంగా తయారుచేసి వైద్య చికిత్సలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. అయస్కాంతానికి సహజంగానే ఇనుమును ఆకర్షించే గుణం ఉంటుంది. మన శరీరంలోని హిమోగ్లోబిన్‌లోని ' హీమ్' ఇనుమే కదా:! ఆ ఇనుమును ప్రభావితం చేయడం ద్వారా అయస్కాంతం పలురకాల వ్యాధుల్ని నయం చేస్తుంది. ఏ కారణంగానైనా శరీరం వ్యాధిగ్రస్తమైనప్పుడు ఒక్కోసారి శరీరంలోని కొన్ని భాగాలకు రక్తప్రసరణ సరిగా జరగదు. ఈ స్థితిలో హిమోగ్లోబిన్ అవసరమైనంత అందక ఆ భాగం లో పోషణ సరిగా జరగదు. దీనివల్ల ఆయాభాగాలు బిగుసుకుపోవడం గానీ, వాపు, నొప్పి వంటి సమస్యలు గానీ మొదలవుతాయి. ప్రత్యేకించి ఎముకలకు, కీళ్లకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలకు చాలాసార్లు శరీరంలో పేరుకుపోయిన వ్యర్థపదార్థాలే కారణం కావచ్చు. మాగ్నెట్ థెరపీ ద్వారా లివర్‌ను ఉత్తేజితం చేస్తే శరీరంలోని మలినాలన్నీ తొలగిపోతాయి. అయస్కాంత వైద్యం సహాయంతో రక్తప్రసరణ పెరిగి అక్కడ నిలిచిపోయిన చెడురక్తం గుండెకు వెళ్లి శుద్ధి అవుతుంది. దీనివల్ల కీళ్ల నొప్పి, వాపు, పెళుసుతనం ఇవన్నీ తొలగిపోతాయి. బెల్టు రూపంలో వాడితే లో-పవర్, మీడియం-పవర్, హైపవర్ అంటూ మూడు రకాల అయస్కాంతాల్ని మనం తయారు చేసుకుంటున్నాం. మూడేళ్ల లోపు పిల్లలకు లో-పవర్ అయస్కాంతాలు, 3నుంచి 13 ఏళ్లలోపు పిల్లలకు మీడియం-వవర్ అయస్కాంతాలు, 13 ఆపై వయస్కులకు హై-పవర్ అయస్కాంతాలను ఉపయోగించడం ద్వారా పలు రకాల వ్యాధులు నయమవుతాయి. అయస్కాంతాలను ఉపయోగించి రూపొందించే కొన్ని రకాల బెల్టులు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. మ్యాగ్నెటిక్ హెడ్‌బెల్టు, థైరాయిడ్ బెల్టు, నీ-బెల్టు, సర్వైకల్, లంబార్ స్పాండిలోసిస్ బెల్టులు ఇలా పలురకాలుగా లభిస్తున్నాయి. అలాగే అదిక రక్తపోటు, మధుమేహాన్ని నియంత్రించే బెల్టులు కూడా ఇప్పుడు లభిస్తున్నాయి. మధుమేహాన్ని అదుపు చేయడానికి పాంక్రియాస్ పైన రోజూ రెండు గంటల సేపు ఒక మూడు మాసాల పాటు కట్టుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల పాంక్రియాస్ ఉత్తేజితమై, ఇన్సులిన్ ఉత్పత్తి క్రమబద్ధం అవుతుంది. మూడునుంచి ఆరు మాసాల పాటు ఈ చికిత్స తీసుకుంటే ఇన్సులిన్ గానీ, మాత్రలుగానీ అవసరం లేకుండానే మధుమేహం నియంత్రణలోకి వస్తుంది. అలాగే అధికరక్తపోటును నియంత్రించే విధానాలు కూడా మాగ్నెట్ థెరపీలో ఉన్నాయి.



డాక్టర్ ప్రవీణ్ కుమార్
(వైద్య థెరపీ నిపుణులు)
సెల్ : **95029 59828**




పాదాలను అయస్కాంతాల మీద పెట్టడం ద్వారా రక్తపోటు అదుపులోకి వస్తుంది. ఒకవేళ లివర్ సమస్యల కారణంగా అధికరక్తపోటు వచ్చిఉంటే కిడ్నీలకు మాగ్నెట్ థెరపీ ఇవ్వవలసి ఉంటుంది. కాకపోతే అయస్కాంత చికిత్స తీసుకోవడంతో పాటు క్రమం తప్పని వ్యాయామం, ఆహార నియమాలు కూడా పాటించవలసి ఉంటుంది. మధుమేహం నియంత్రణలోకి రావడం మాత్రమే కాదు, మధుమేహం వల్ల కలిగే దృష్టి సమస్యలు, పెరిఫెరల్ న్యూరోపతి వంటి నాడీ సంబంధిత సమస్యలు, రక్తనాళాల సమస్యలు కూడా తొలగిపోతాయి.

**మందులతో పనిలేదు....**

ఒంటి నొప్పులనగానే పెయిన్‌కిల్లర్స్‌కు సిద్ధమైపోతారు. ఎక్కువ కాలం ఈ మాత్రలు వేసుకుంటే ఎన్ని దుష్ప్రభావాలు ఉంటాయో దాదాపు అందరికీ తెలుసు. కానీ, నొప్పిని భరించలేక వాటిని అలా ఏళ్ల పర్యంతం వాడుతూనే ఉంటారు. ఏ దుష్ప్రభావాలూ లేకుండా కేవలం మాగ్నెట్ థెరపీతోనే పలురకాల ఒంటినొప్పుల్ని, కీళ్లనొప్పుల్ని, నడుము నొప్పిని తొలగించే అవకాశాలు ఉన్నాయి. ఈ నొప్పులకు ఒకవేళ శరీరంలో పేరుకుపోయిన విషపదార్థాలే కారణమైతే వాటిని తొలగించడానికి లివర్‌ను ఉత్తేజితం చేయవలసి ఉంటుంది. అందుకు మాగ్నెట్ థెరపీతో పాటు మాగ్నెట్ జలం కూడా సేవించవలసి ఉంటుంది సమస్య తీవ్రంగా ఉంటే ప్రకృతి చికిత్సలోని మరికొన్ని ఇతర విధానాలు కూడా పాటిస్తే సమస్య చాలా వేగంగా తొలగిపోయే అవకాశాలు ఉంటాయి. చెవి, వెరికోస్, పక్షవాతం, జాయింట్ పేన్, బ్యాక్ పెయిన్, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్టాక్, సయాటికా, ఎల్ ఫై, ఎల్ ఫోర్, షుగర్,బిపి,థైరాయిడ్, కీళ్ల నొప్పులు సంబంధిత సమస్యలు కూడా మాగ్నెట్ థెరపీ ద్వారా తొలగిపోతాయి. చికిత్సా విధానాల్లో నేరుగా అయస్కాంతాన్ని ఉపయోగించడమే కాకుండా, అయస్కాంత జలం, అయస్కాంత తైలాలతో కూడా చికిత్సలు ఇంట్లోనే చేసుకుని నయం చేసుకోవచ్చు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

● రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**చౌడాపూర్,మేజర్ న్యూస్( నవంబర్ 19):** చౌడాపూర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ కనకం మొగలయ్య,మండల వ్యవసాయ అధికారి పరిమళ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులు దళారులను నమ్మి మోసపోకూడదనే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, ప్రతి రైతు పండించిన ప్రతి వరి గింజను కొంటుందని రైతులు అధైర్య పడకుండా ప్రభుత్వం ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,సలీం,శేఖర్, భీంరెడ్డి, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 19):** చౌడాపూర్ మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కల్పించడం చౌడాపూర్ మండల ప్రజలకు వైద్య సదుపాయని మరింత చేరువ చేశారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ కుమార్,నరసింహ నాయక్,శేఖర్,శివరాం నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చేయుత పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా ఉండాలి

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
● చేయుత పెన్షన్లపై సిబ్బందికి శిక్షణ
● డైరెక్టర్ గోపాల్‌రావు సూచనలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్,19):
చేయుత పెన్షన్లపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించారు. సెర్ప్ పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్‌రావు ప్రధాన అధికారిగా పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, డిఆర్డిఓ సాంబశివరావు, మున్సిపాలిటీ-జిహెచ్ఎంసి కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోస్టల్ డిపార్ట్మెంట్, టీజీ ఆన్లైన్ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, సెక్రటరీలు, డిపిఎం-పెన్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ,... వృద్ధాప్య, ఒంటరి మహిళ, వితంతువు, దివ్యాంగులు, కల్లు-గీత కార్మికులు, చేనేత కార్మికులు, బీడి కార్మికులు, బీడి టేకేదారులు, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ వంటి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న చేయుత పెన్షన్లపై పూర్తిస్థాయి అవగాహన అవసరమని తెలిపారు.

జిల్లాలో ప్రస్తుతం 1,42,383 మంది లబ్ధిదారులు ప్రతినెల రూ.34 కోట్లు 40 లక్షలు 92 వేల ఆర్థిక సహాయం పొందుతున్నారని వివరించారు. ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా పెన్షన్ల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబ పెద్ద మరణించిన బీపీఎల్ కుటుంబాలకు రూ.20,000 చొప్పున 2022 జనవరి నుంచి అందజేస్తున్నట్టు అధికారులు తెలిపారు. మీ సేవ, తహసీల్దార్ కార్యాలయం లేదా మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

గ్రీవెన్స్ పరిష్కారానికి ప్రజావాణి, సీఎం ప్రజావాణి వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించి ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఆధార్ లింక్ పూర్తిగా ఉన్న లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ మరింత సులభంగా జరిగేలా ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ,... జిల్లాలో పెన్షన్ పంపిణీ పనితీరు రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా ఉందని, సంబంధిత అప్‌డేట్లు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.

డిఆర్డిఓ సాంబశివరావు ఆధ్వర్యంలో చేయుత పెన్షన్లపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి విపులమైన అవగాహన కల్పించారు.



# అందెశ్రీ లేని లోటు పూడ్చలేనిది



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 19):తన మాటలు పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి, ఎంతో మందిని చైతన్యం చేసిన సహజ కవి, గాయకుడు అందెశ్రీ లేని లోటును పూడ్చలేమని, కానీ తన పాటలు, రచనల ద్వారా చిరస్థాయిగా ప్రజలలో నిలిచిపోయారని రాష్ట్రం ఎస్సీ ఎస్టీ, మైనార్టీ. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జరిగిన అందే శ్రీ సంతావ సభలో ఈ మేరకు మంత్రి పాల్గొని అందెశ్రీ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అందె శ్రీ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భౌతికంగా మన దూరమైన తన మాటలు, పాటలు, కవితల ద్వారా ప్రజలలో చిరస్థాయిగా బ్రతికుంటున్నారని అన్నారు. అంతకు ముందు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ కోదండ రాం, సినీ నటుడు ఆర్ నారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, కవులు జయరాజ్, విమలక్క మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మల్లారెడ్డి హెల్త్సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి, ఇతర కవులు కళాకారులు, అందెశ్రీకి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అందె శ్రీ జీవిత ప్రస్థానం గురించి, ఆయన రచనలు, పాటలు, కవితలు, ప్రస్థావించారు. ఈ మేరకు అందె శ్రీ రాసిన మాయమైపోతున్నడమ్మా మనిషనేవాడు అనే పాట సిడీని కవులు, రచయితలు, కళాకారులతో ఆవిష్కరించారు.

# మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జలమండలి ఎండి

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జల సంరక్షణలో జల్ సంచయ్ జన భాగిదారి జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డును మంగళవారం 18న జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి చేతుల మీదుగా అందుకున్నారు. జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను అవార్డుకు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందించారు. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామ శివారులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. దళారులకు పత్తి అమ్మి మోసపోతున్న రైతుల ఇబ్బందులను గుర్తించి రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తుందన్నారు. సీసీఐ ద్వారా రైతు నుంచి కొనుగోలు చేసిన పత్తికి తేమ 8శాతం మద్దతు ధర క్వింటాలు రూ.8,110, తేమ 9శాతం రూ.8060, తేమ 10,11,12 శాతం రూ.8010 అందిస్తుందన్నారు. ప్రతి రైతు దగ్గర నుంచి పత్తి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దావల్గారి గోపాల్‌రెడ్డి, జూలూరి పాండుగౌడ్, పడాల ప్రభాకర్, నర్సింలు, ముడిమ్యాల సోసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు జనార్దన్, నరేందర్, మల్లేష్, అనిఫ్, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, సోషల్ మీడియా ఇంచార్జీ మాణిక్యం, మార్కెట్ కమిటీ కార్యదర్శి, నాయకులు నరేందర్‌గౌడ్, గంగి యాదయ్య తదితరులు ఉన్నారు.

# మా భూమి కబ్జాను కాజేశారు

- మహిళ రైతుల ఆవేదన
- న్యాయం చేయని అధికారులు
- బడా నాయకులకు వత్తాసు పలుకుతున్న పోలీసు యంత్రాంగం
- కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగిన దక్కని ఫలితం
- కన్నీరు మున్నేరుగా తమ బాదను వ్యక్తం చేస్తున్న మహిళా రైతులు
- కబ్జాదారులకు అండగా నిలుస్తున్న స్థానిక చోటా లీడర్లు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెంది గన్నోజు సరస్వతి, గన్నోజు పుష్పామ్మలు స్థానికంగా ఉండడం లేదని, తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కొంతమంది బడా నాయకులు అక్రమంగా ఆక్రమించుకొని, మాపై అన్యాయంగా దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మహిళా రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఘటన తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లిలో నెలకొంది. గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గన్నోజు సరస్వతి, గన్నోజు పుష్పమ్మలకు సర్వేనెంబర్ 70/ఇ/2లో 0.20 గుంటల భూమి కలదు. ఇట్టి భూమిని మాకు వారసత్వంగా రావలసి ఉన్న భూమిని ఇదే గ్రామాన్ని చెందిన మా బావ అయిన గన్నోజు బుచ్చయ్య అనే వ్యక్తి నుండి 2019లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఇదే భూమిని కొంతమంది బడ నాయకులు 2023లో కొనుగోలు చేసి తమ మా భూమిలో కడీలు వేసి ఉన్న ప్రాంతాన్ని ధ్వంసం చేసి కబ్జా చేశారు. మా భూమిలోకి మమ్ములను రానివ్వకుండా పొలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కొంతమంది రౌడీలను కాపలాగాఉంచి, మా పొలంలోకి మేము వెళ్తే మాపై దాడి చేసి, మా పైనే మళ్లీ అక్రమంగా పోలీసు కేసులు నమోదు చేయిస్తున్నారని వాపోయారు. మా పొలానికి అడ్డుగా వస్తున్న వ్యక్తులకు మాకు ఎలాంటి సంబంధం లేకుంన్నా కొనుగోలు చేసిన వ్యక్తితో డబ్బులు, కారు ఒప్పందం కుదుర్చుకొని మాపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. భూమి కబ్జా విషయంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా ధళారులకే వత్తాసు పలుకుతున్నారని బాద వ్యక్తం చేశార. ఆ భూమి పైకి వెళ్తే మీపైనే కేసులు చేస్తామని మహిళా రైతులను పోలీసులు వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాపై దయుంచి పేద రైతులమైన మాపై ధయుంచి న్యాయం చేయాలని వారుకొన్నారు. కొంత మంది వ్యక్తులు, స్థానిక చోటా లీడర్లు భూ కబ్జాదారునితో కుమ్మక్కై తమపై దాడి చేయడానికి వస్తున్నారు. అలాంటి వారిపై చట్టపరంగ చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలంటు మహిళా రైతులు కోరారు.

## ప్రగతీనగర్ కాలనీలో రోడ్డు వేయిస్తా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతీనగర్ కాలనీలో తప్పకుండా రోడ్డు వేయిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీనిచ్చారు. బుధవారం ఆ కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ కాలనీలో రోడ్డు పాడైపోయిందని, కొత్తగా రోడ్డు వేయాలని కోరారు. దీనికి వెంటనే స్పం దించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ మీ కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, మహ్మద్ ఉస్మా న్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతీప్రసాద్, కాలనీవాసులు పాల్గొన్నారు

## మనసురాబాద్‌లో సేవాపక్షం స్వచ్ఛభారత్




హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మనసురాబాద్ డివిజన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో డివిజన్ ఓబీసీ మోర్చా, డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సేవపక్షం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి విజన్ కు పూర్తిగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు మంగారెడ్డి, ఓ బి సి మోర్చా డివిజన్ అధ్యక్షులు పందుల ప్రవీణ్ కుమార్ గౌడ్, లింగాచారి, అమరేష్ ముదిరాజ్, ఏంజాల జగన్, శ్రీధర్ గౌడ్, నాంపల్లి రామేశ్వర నూకల పద్మా రెడ్డి, పద్మా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, సాయిరాం గౌడ్, జయ తేజ చౌదరి, వెంకటరమణ గౌడ్, కవితా రెడ్డి, అనిత రెడ్డి, విజయ్ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ఘనంగా ఇందిరమ్మ జయంతి

**ఉక్కుమహిళ ఇందిరా గాంధీ : వెంకటేష్ యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గరీబీ హఠావో...! అనే నినాదంతో దేశం లో పేదరిక నిర్మూలనకు, భారత దేశం సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఉక్కు మహిళ, భారత రత్న, దివంగత మాజీ ప్రధాని ఇంది రమ్మ అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు బుధవారం ఆయన,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి 108 వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా తన హయంలో బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి అనేక విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరమ్మ ఎంతో కృషి చేశారని కొనియాడారు. 20 సూత్రాల పథ కాలతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ధీశాలి ఇందిరమ్మ అని, ఆమె శక్తి ధైర్య సాహ సాలతో ప్రతి పక్షాల చేత కూడా దుర్గామాత గా కీర్తింపబడిందన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత, ఇందిరాగాంధీ అని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు చంద్రశేఖర్, బికే శ్రీనివాస్, గుండా నిరం జన్, పిట్టల శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమా ర్, మల్కాజిగిరి, మౌలాలి, గౌతంనగర్, ఆనంద్ బాగ్, వినాయక్ నగర్ ,నేరేడ్ మెట్ డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, నోరి సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, యూసఫ్, సీనియర్ నాయ కులు సానాది శంకర్, సిరిగిరి రాజు, పీవీ సత్యనారాయణ, రోజారమణి, షేక్ జాన్ బీ, ఆశ, భాగ్యారాణి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు..

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కుల్కచర్ల బస్ స్టేషన్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 19)**
అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు 12 లక్షల 75 వేల రూపాయలతో పిఎసిఎస్ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క గ్రామాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గడచిన 10సంవత్సరాలలో ఏ ప్రభుత్వం చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, ఇఈ ఉమేష్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఆనందం, మండల నాయకులు వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, రాంచందర్ నాయక్, పార్టీ నాయకులు మహేష్, విఠల్ నాయక్, శంకర్ నాయక్, శ్రీను, వెంకట్ నర్సింలు, సాయి కుమార్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్వీవైఏడీ పథకానికి ప్రతిపాదనలకు ఆహ్వానం

**: జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 19):**
2025-26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ యువత మరియు కౌమార అభివృద్ధి కార్యక్రమం పథకం కింద గ్రాంట్-ఇన్-ఎయిడ్ కోసం లాభాపేక్షలేని సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వై. దామోదర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ, ఈ పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించబడతాయని తెలిపారు. ఇందుకు కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక జీఐఏ పోర్టల్‌లో ప్రతిపాదనలు తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు.

అలాగే, దరఖాస్తు చేసుకునే సంస్థలు ముందుగా ఎన్జీఓ-దర్పన్ పోర్టల్‌లో నమోదు చేసుకుని చెల్లుబాటు అయ్యే యూనిక్ దర్పన్ ఐడీ పొందాలని సూచించారు. ఈ ఐడీ కలిగిన సంస్థలకే ఎన్వివైఎడి పథకం కింద గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు దరఖాస్తు అర్హత ఉంటుందని దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు.

జిల్లాలోని ఆసక్తి గల ఎన్పివోస్ మరియు ఎన్జీవోస్ నవంబర్ 1 నుండి నవంబర్ 30, 2025 వరకు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ ప్రతిపాదనలు సమర్పించవచ్చని ఆయన తెలిపారు.

## పండిత జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా

# విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 19)**: జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు ఇ.విజయ్ కుమార్పండిత జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివిధ పాత్రల్లో అనగా కలెక్టర్‌గా, డిఈఓగా, ఎంఈఓగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, తమ తమ పాత్రల్లో మంచిగా ఒదిగి పోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులుగా చాలా చక్కగా టి ఎల్ ఎం చార్టుల ద్వారా విద్యార్థులకు చిన్ని చిన్ని మాటలతో బోధన చేయడం జరిగింది. అలాగే పి టి లుగా ఆటలను తోటి విద్యార్థులకు ఆడించారు. ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.విజయ్ కుమార్ మాట్లాడుతూ... నిజజీవితంలో మీరు ఎన్నుకున్న ఈ యొక్క వృత్తిని చేపట్టాల్సిందిగా ఆ దిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని ఆశీర్వదించారు. అలాగే చిన్నప్పటినుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించేటట్లు సమాజం పట్ల అంకితభావంతో ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గుర్తుంచుకోవాలని పెద్దలందరి నీ గౌరవిస్తూ తమ విద్యను కొనసాగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీవిద్య బి.నాగలక్ష్మి పి రాజా మణి ఎం అంజనీ కుమారి రామానుజనమ్మ ఎన్.రమాదేవి ఫర్జానా బేగం , ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి గ్రామంలో దోమ ఎస్ఐ వసంత్ జాదవ్

# చేతుల మీదుగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవం



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 19)**:
మలేపల్లి ఊరు రక్షణకై ఊరు మీద మమకారంతో గ్రామస్తులందరూ చందాలు వేసుకొని తమ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. దోమ మండల్ ఎస్ఐ కె వసంత్ జాదవ్ చేతుల మీదుగా సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. నిన్న రాత్రి జరిగిన మా మల్లేపల్లి గ్రామంలో గ్రామస్తులందరూ చందాలు వేసుకొని తమ గ్రామ రక్షణకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. దోమ మండల్ ఎస్సై గారు మాట్లాడుతూ గ్రామానికి సిసి కెమెరాలు చాలా అవస రం మీ మల్లేపల్లి గ్రామంలో స్వచ్ఛందంగా అందరు ముందుకు వచ్చి చెందలేసుకోవడం చాలా శుభ పరిణామం ఇట్లాంటిది ఎక్కడ జరగలేదు మీరు తమ గ్రామ రక్షణకై ముందుకు వచ్చి ఈ విధంగా చేయడం చాలా సంతోషం మిమ్మల్ని ఆదర్శవంతంగా చేసుకుని చాలా గ్రామాలు ఇంకా ముందుకు రావాలి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉండాలి అప్పుడే మన గ్రామానికి తగిన మేరకు రక్షణ ఉంటుంది ఎక్కడ ఏం జరిగినా తొందర కేసును సేదించొచ్చు అని ఎస్ఐ గారు మాట్లాడుతూ మల్లెపల్లి గ్రామంలో నిన్న అందుబాటులో ఉండే కొంతమంది దాతలను తమ చేతుల మీదుగా శాలువతో సత్కరించారు. ఇ ప్రోగ్రాంకి గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించిన కవిత

- ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగిస్తాం : తెలంగాణ జాగృతి చీఫ్



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 19):
కీసరగుట్టలోని చారిత్రక శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దర్శనార్థం తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత బుధవారం రాత్రి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కవితకు స్వామి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి ఆశీస్సులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "కీసరగుట్ట ఆలయానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం అపారమైనది. భక్తుల సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వంనిర్వాహకులు కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. ఆలయ పరిసరాలు మరింత సుందరంగా తీర్చిదిద్దితే భక్తులకు మరింత సౌలభ్యం కలుగుతుంది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నారాయణ శర్మ, ఆలయ ఫౌండర్ ట్రస్టీ కుటుంబ సభ్యులు వెంకటేష్ శర్మ, ఉమాపతి శర్మ, లక్ష్మణ్ శర్మ, భాను చందర్ శర్మ, ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, కవిత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 19): పండిత జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రాథమిక పాఠశాల కొండయిపల్లి నందుస్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. వివిధ పాత్రల్లో అనగా కలెక్టర్ డి ఇ ఓ, విద్యాధికారిగా , హెడ్మాస్టర్‌గా, తమ తమ పాత్రల్లో మంచిగా ఒదిగి పోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులుగా చాలా చక్కగా టి ఎల్ ఎం చార్టుల ద్వారా విద్యార్థులకు చిన్ని చిన్ని మాటలతో బోధన చేయడం జరిగింది. అలాగే పి టి లుగా ఆటలను తోటి విద్యార్థులకు ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ నిజజీవితంలో మీరు ఎన్నుకున్న ఈ యొక్క వృత్తిని చేపట్టాల్సిందిగా ఆదిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని ఆశీర్వదించడం జరిగింది అలాగే చిన్నప్పటినుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించేటట్లు సమాజం పట్ల అంకితభావంతో ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గుర్తుంచుకోవాలని పెద్దలందరి నీ గౌరవిస్తూ తమ విద్యను కొనసాగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిపూర్ణ , దిర్సంపల్లి ప్రధానోపాధ్యాయులు కేశవులు ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీకాంత్,విద్యార్థులు పాల్గొన్నారు.